రంజాన్ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

వికారాబాద్: ఈద్గాల వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్

వికారాబాద్, ఏప్రిల్ 10 : రంజాన్ పండుగను పురస్కరించుకొని వికారాబాద్ మున్సిపల్‌లోని ఈద్గాల వద్ద ప్రార్థనలు చేసుకునేందుకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆలంపల్లి, బూర్గుపల్లి తదితర దర్గాలలో ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ ముక్తహర్ షరీఫ్, నాయకులు సర్పరాజ్, హసిబ్, షరీఫ్, సురేశ్ గౌడ్, ఆనంద్, ఖాజా, ఖలీద్, కలీం, ఉస్మాన్, రుక్కుమ్, నిజాం, కేదార్, షఫీ తదితరులు ఉన్నారు.

పెద్దేముల్: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో రంజాన్ వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. ఆయా గ్రామాల్లోని మజీద్ కమిటీల సభ్యులు గురువారం జరుపుకొనే రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల పరిధిలోని మారేపల్లి, మంబాపూర్, కందనెల్లి, గొట్లపల్లి, ఇందూరు, తట్టేపల్లి, అడికిచెర్ల, నాగులపల్లి, పెద్దేముల్, దుగ్గాపూర్, గాజీపూర్ తదితర గ్రామాల్లో ఇప్పటికే పండుగను పురస్కరించుకొని గ్రామ పెద్దలు, మజీద్ కమిటీ సభ్యులు ఈద్గాలను శుభ్రం చేయించి, రంగులు వేయించారు. రంజాన్ నెల ప్రారంభంలో భాగంగా నెల రోజుల పాటు ముస్లింలు ఉపవాస

పెద్దేముల్ : ముస్తాబైన ఈద్గా ప్రాంగణం

దీక్షలతో పాటు ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. రంజాన్‌ను పురస్కరించుకొని పలువురు ఇఫ్తార్ విందులు ఇచ్చారు. రంజాన్ నెల ముగియనుండడంతో ప్రత్యేక ప్రార్థనల కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు.

బీఆర్ఎస్ మండలి అధ్యక్షుడుగా శ్రీకాంత్‌రెడ్డి

శ్రీకాంత్‌రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్

ధారూరు, ఏప్రిల్ 10: ధారూరు మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు, ఏబ్బనూరు మాజీ సర్పంచ్ పి.శ్రీకాంత్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ మండలిఅధ్యక్షుడుగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బుధవారం నియమించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కె.వేణుగోపాల్ రెడ్డి, ధారూరు పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటయ్య, రాజూగుప్తా, చంద్రమౌళి, కావలి అంజయ్య, అంజయ్య, బాలు నాయక్, హఫీజ్ ఉన్నారు.

కులకచర్ల, ఏప్రిల్ 10 : కులకచర్ల మండల కేంద్రంలో బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆనందం, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్2 అధ్యక్షుడు భరత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ మొగులయ్య, నాయకులు స్వామి, వెంకటయ్యగౌడ్, రాంరెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

కాలం చెల్లిన వస్తువుల అమ్మకాలు: కేసు నమోదు

వికారాబాద్, ఏప్రిల్ 10 : కిరాణ షాపులో కాలం చెల్లిన వస్తువులు అమ్ముతున్న ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు మోమిన్‌పేట ఎస్సై అరవింద్ తెలిపారు. బుధవారం మోమిన్‌పేట పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. మోమిన్‌పేటలోని అంజయ్య అనే వ్యక్తి కిరాణా షాపును నడుపుతున్నాడు. షాపులో కాలం చెల్లిన ఆహార వస్తువులను అమ్ముతున్నట్లు పోలీసులకు సమాచారం అందించారు. తనిఖీలు చేయగా కాలం చెల్లిన బిస్కెట్, నూడిల్స్ చిప్స్ ప్యాకెట్స్ లభించాయి. దీంతో నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

కులకచర్ల, ఏప్రిల్ 10 : గుర్తు తెలియని వ్యక్తి తాండూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కులకచర్ల పోలీసులు తెలిపిన వివరాలు.. కులకచర్ల గ్రామంలో గత నెల 21న గుర్తు తెలియని వృద్ధుడు(75)బీపీ అధికమై పడిపోగా స్థానికులు గమనించి కులకచర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి నుంచి పరిగి ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం అందించేందుకు అక్కడి నుంచి తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. తాండూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి ఒంటిపై ఎర్రటి టీషర్టు, నలుపు కలర్ లాగు ఉంది. ప్రస్తుతం మృతదేహం తాండూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉందని ఎవరైనా గుర్తిస్తే కులకచర్ల పోలీస్టేషన్‌లో సంప్రదించాలన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్వేశ్‌రెడ్డి తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

కులకచర్ల, ఏప్రిల్ 10 : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కులకచర్ల పోలీస్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. కులకచర్ల ఎస్సై అన్వేశ్‌రెడ్డి తెలిపిన వివరాలు.. తిర్మలాపూర్ (ఇప్పాయిపల్లి గేటు దగ్గర నివాసం ఉంటున్నాడు) గ్రామానికి చెందిన మహేశ్ (32) చౌడాపూర్ మండల కేంద్రంలో పర్మిట్ రూమ్ నిర్వహిస్తున్నాడు. మంగళవారం రాత్రి చౌడాపూర్ నుంచి తన ఇంటికి వస్తుండగా గండి చెరువు ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదం.. మృతి

జీడిమెట్ల, ఏప్రిల్ 10: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించాడు. జీడిమెట్ల పోలీసుల కథనం ప్రకారం.. సూరారం కాలనీకి చెందిన సంపత్‌కుమార్ (35) వెల్డర్. బుధవారం మధ్యాహ్నం అత డు తన ద్విచక్ర వా హనంపై జీడిమెట్ల ఫేజ్- 3 నుంచి జైరా జ్ స్టీల్ పరిశ్రమ వైపు వెళ్తున్నాడు. ఎదురుగా రాంగ్ రూట్లో వచ్చిన లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సంపత్ కుమార్ పైనుంచి లారీ టైర్లు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

మారిన నిబంధన.. వృద్ధులకు సదావకాశం

- 85 ఏండ్లు దాటిన వారికి ఇంటి నుంచి ఓటు వేసే అర్హత
- దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

గత అసెంబ్లీ ఎన్నికల్లో వృద్ధురాలి నుంచి ఫారం 12 డీని స్వీకరిస్తున్న సిబ్బంది(ఫైల్)

మియాపూర్ , ఏప్రిల్ 10 : వచ్చే నెలలో పార్లమెంటు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఇప్పటికే పోలింగ్ విధుల్లో పాల్గొనే పీవో, ఏపీవోలు, ఓపీవోలకు తొలి విడుత శిక్షణ ప్రారంభమైంది. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లోనే ఎన్నికల సంఘం తొలి సారిగా వృద్ధులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని కల్పించిన సంగతి తెలిసిందే. 80 ఏండ్లు నిండిన ఓటర్లు ఇంటి నుంచే ఓటు వేసేందుకు అవకాశం కల్పించగా.. రాష్ట్రంలోనే అతి పెద్దదైన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సుమారు 800 మంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు.

వచ్చే నెలలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకోవాలనుకునే ఓటర్ల వయసు నిబంధనను ఎన్నికల సంఘం సవరించింది. ఇకపై 85 ఏండ్లు నిండిన వారు మాత్రమే ఇందుకు అర్హులుగా పేర్కొన్నది. ఇప్పటికే పలు సందర్భాలలో ఉన్నత స్థాయిలో నిర్వహించిన ఎన్నికల నిర్వహణ సమావేశాల్లో ఈ విషయమై కింది స్థాయి అధికారులకు స్పష్టం చేసింది. సవరించిన వయసు ప్రకారం.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తుది ఓటరు జాబితా ఆధారంగా 85ఏండ్లు నిండిన వృద్ధ ఓటర్ల గుర్తింపు ప్రక్రియను ఇప్పటికే అధికారులు పూర్తి చేశారు. వీరి నుంచి క్షేత్ర స్థాయిలో 12 డీ దరఖాస్తు ఫారాన్ని స్వీకరిస్తున్నారు. ఓటు హక్కు కలిగి 85 ఏండ్లు పైబడిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసేందుకు తప్పనిసరిగా 12డీ ఫారం తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుంది. లేని పక్షంలో వారు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయాల్సి ఉంటుంది.

ఓటరు జాబితా ఆధారంగా 85 ఏండ్లు పైబడిన వృద్ధుల నుంచి ఫారం 12డీ సేకరణకు బీఎల్ఓలను ఇంటింటికీ పంపిస్తున్నట్లు నియోజకవర్గ ఎన్నికల విభాగం అధికారులు తెలిపారు.

ఉపాధి కూలీలకు పెండింగ్ డబ్బులు ఇవ్వాలి

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న మహిపాల్

మర్పల్లి, ఏప్రిల్ 10 : ఉపాధి హామీ కూలీలకు ఇవ్వాల్సిన మూడు నెలల పెండింగ్ డబ్బులను వెంటనే ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని సిరిపురంలో ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస కూలీ రేట్లు రోజుకు రూ.600 పెంచాలన్నారు. పని ప్రదేశంలో కనీసం టెంట్లు, మెడికల్ కిట్లు పనిముట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. కొన్ని బ్యాంకుల్లో కూలీలకు డబ్బులు ఇవ్వకుండా వారి ఖాతాలకు లాక్ వేసిన బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు పెంచాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మాసయ్య, పద్మారావు, పాపారావు, శ్రీను కూలీలు పాల్గొన్నారు

క్రీడలతో మానసికోల్లాసం



విజేతలతో పీఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, ఆంజనేయులు

కులకచర్ల, ఏప్రిల్ 10 : క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని పీఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, బీజేపీ నాయకుడు ఆంజనేయులు అన్నారు. బుధవారం కులకచర్ల మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో ఉగాది సందర్భంగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలతో స్నేహాభావం పెంపొందుతుందన్నారు. ఈ పోటీలను ఆర్ఎస్ఎస్ శేఖర్ బృందం అరుణ్, నవీన్, శివ, మణికంత ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పోటీల్లో ఆరు టీమ్‌లు పాల్గొనగా గోప్య నాయక్‌తండా మొదటి బహుమతి, సుభ్యనాయక్‌తండా రెండో బహుమతి పొందారు. విజేతలకు బహుమతుల ప్రదానానికి వెంకటయ్యగౌడ్, రాములు, రఘుగౌడ్, విజయ్‌కుమార్, సుధాకర్‌గౌడ్ దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాంచంద్రయ్య, గణేశ్, సంతోశ్, శ్రీకాంత్, నరేశ్, శివ, రాజశేఖర్, శ్రీరామ్, క్రీడాకారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాస్‌ల పంపిణీ

దోమ,ఏప్రిల్ 10: మండల పరిధిలోని ఖమ్మం నాచారం గ్రామానికి చెందిన దివంగత దొరశెట్టి చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం ఆయన జ్ఞాపకార్థంగా కుమారులు దొరశెట్టి భీమలింగం, శ్రీశైలం, శాంతకుమార్, సత్యమూర్తి ప్రభుత్వ పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థుకు ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ మాజీ చైర్మన్ బోయిని శ్రీశైలం, మాజీ ఉప సర్పంచ్ రమేశ్,యువ నాయకులు బండి యాదయ్య, నర్సింహులు, కిష్టయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పగతోనే చంపారు

హత్య కేసులో 13 మంది అరెస్టు.. వివరాలు వెల్లడించిన బాచుపల్లి పోలీసులు

తేజు (ఫైల్)

దుండిగల్, ఏప్రిల్ 10: ప్రగతినగర్‌లో ఈ నెల 8వ తేదీన జరిగిన యువకుడి హత్య కేసులోని నిందితులను బాచుపల్లి పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ హత్యలో మొత్తం 13 మంది పాల్గొనగా.. వీరిలో నలుగురు మైనర్లు, ఓ రౌడీషీటర్ ఉన్నారు. గతేడాది అక్టోబర్ 24న ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన తరుణ్‌రాయ్ హత్యకు ప్రతీకారంగానే ఈ ప్రగతినగర్‌లో హత్య జరిగినట్లు స్పష్టం చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కాకినాడకు చెందిన తేజాస్ అలియాస్ తేజు అలియాస్ డీల్ (21) కుటుంబం రెండు దశాబ్దాల కిందట నగరానికి వచ్చి, బోరబండలో స్థిరపడింది. తేజు తండ్రి చనిపోయాడు. తల్లి వద్ద ఉంటూ చిన్ననాటి నుంచి అవారాగా తిరిగాడు. ఇదిలా ఉండగా.. స్థానికంగా ఉండే షేక్ షరీఫ్, అభిషేక్, తేజు, నాగరాజు, రాహుల్, రాబిన్‌బెన్సి గతేడాది అక్టోబర్ 24న (దసరా పండుగ రోజున) ఎస్ఆర్‌నగర్‌లో జరిగిన తరుణ్‌రాయ్ హత్యకేసులో నిందితులుగా ఉన్నారు. ఇందులో షేక్ షరీఫ్, తేజు రెండు నెలల కిందట బెయిల్‌పై విడుదలయ్యారు. బీకే గూడలో ఉంటే ప్రాణాలకు ప్రమాదం ఉంటుందని భావించి.. మకాంను నిజాంపేట పరిధిలోని ప్రగతినగర్‌కు మార్చాడు.

పథకం ప్రకారమే తేజు హత్య..

తరుణ్‌రాయ్‌ను హత్యచేసిన తేజును ఎలాగైనా మట్టుబెట్టాలని తరుణ్‌రాయ్ బంధువు రోహిత్ తన అనుచరులు దినేశ్, తదితరులతో కలిసి పథకం రచించాడు. ఇందుకోసం శివప్ప అనే వ్యక్తి రంగంలోకి దింపాడు. తేజు చిరునామా తెలుసుకోవడంతోపాటు అతడితో స్నేహంగా ఉండాలని, అవకాశం చిక్కగానే సమాచారమివ్వాలని సూచించారు. దీంతో శివప్ప కొద్ది రోజులుగా తేజుతో స్నేహంగానే ఉంటూ.. ఎప్పటికప్పుడు అతడి సమాచారాన్ని ప్రత్యర్థి వర్గానికి చేరవేస్తున్నాడు. తేజు తల్లి ఐదు రోజుల కిందటే వేములవాడకు వెళ్లింది. ఈ నేపథ్యంలో ఈ నెల 7వ తేదీన రాత్రి 11 గంటల సమయంలో తేజు, మహేశ్, శివప్ప, మహేశ్ కలిసి తేజు ఇంట్లో కూర్చుని మద్యం తాగారు. ఇదే విషయాన్ని శివప్ప ఫోన్ ద్వారా రోహిత్‌కు చెప్పడంతో పాటు వారున్న లోకేషన్‌ను కూడా షేర్ చేశాడు. దీంతో ఆదివారం తెల్లవారు జామున రోహిత్, సమీర్, సిద్దేశ్వర్ నాయక్, గణేశ్, సునీల్, రాహుల్, తిరుమలేశ్, మహేశ్‌తో పాటు మరో ముగ్గురు మైనర్లు బైక్‌లపై ప్రగతినగర్‌కు చేరుకున్నారు. వీరిలో సమీర్, సిద్ధేశ్వర్ నాయక్‌తో పాటు ఓ మైనర్ తేజు నివాసముంటున్న ఇంటి కింద కాపు కాస్తుండగా, రోహిత్, దినేశ్, తిరుమల్, రాహుల్, ప్రతీక్, సునీల్, గణేశ్, సంతోష్, శ్రీకర్ పరిసర ప్రాంతాలను గమనిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారు జామున (ఏప్రిల్ 8న) 4 గంటల సమయంలో ముందస్తు పథకంలో భాగంగా సిగరేట్ పేరుతో తేజు, మహేశ్‌ను శివప్ప ఇంటిపై నుంచి కిందకు తీసుకువచ్చాడు. అనంతరం శివప్ప.. తేజును తన స్కూటీపై కూర్చోబెట్టుకుని రోడ్డుపైకి వచ్చి.. బైక్‌ను సమీర్ మందు ఆపాడు. ప్రమాదం పసిగట్టిన తేజు తప్పించుకునేందుకు కొంతదూరం పరిగెత్తాడు. వెంబడించిన సిద్దేశ్వర్ నాయక్, మరో బాలుడు కత్తులతో కడుపులో పొడవగా.. సమీర్ బండరాయితో తేజు తలపై మోదాడు. తేజు కిందపడిపోయాడు. శివప్ప కత్తితో తేజు మెడను నరికి వేయగా.. అక్కడికక్కడే మరణించాడు. తేజు మరణం తర్వాత.. నిందితులు బైక్‌లపై తిరుగు ప్రయాణమవుతూ.. హత్య జరిగిన చోటుతో పాటు బైక్‌లపై వీడియోలు తీసి ఇన్‌స్టాగ్రాంలో పోస్ట్ చేయడం సంచలనం సృష్టించింది.

చాలెంజ్‌గా తీసుకున్నాం..

కాగా, ఈ కేసును చాలెంజ్‌గా తీసుకున్న బాచుపల్లి ఇన్‌స్పెక్టర్ ఉపేందర్, ఎస్ఐలు మహేశ్, సత్యనారాయణ కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో నిందితులైన 13 మందిని గుర్తించి, రెండు రోజుల్లోనే పట్టుకున్నారు. 13 మంది నిందితుల్లో నలుగురు మైనర్లు ఉన్నారు. వారిని జువైనల్ కోర్టులో హాజరు పరుచగా, మిగతా 9 మంది రోహిత్, సమీర్, సిద్దేశ్వర్ నాయక్, శివప్ప, గణేశ్, సునీల్, రాహుల్, తిరుమలేశ్, మహేశ్‌ను రిమాండ్‌కు తరలించారు. వీరిలో తిరుమలేశ్‌పై బోరబండ పీఎస్‌లో రౌడీషీట్ ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితుల నుంచి ఆరు సెల్‌ఫోన్‌లు, 4 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. రెండు రోజుల్లోనే ఈ హత్య కేసును మిస్టరీని ఛేదించి, నిందితులను పట్టుకున్న బాచుపల్లి పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

పీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కులకచర్ల, ఏప్రిల్ 10 : ఉపాధి హామీ కూలి రెట్లు రూ.300 వరకు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మండల పరిధిలోని ఘనాపూర్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్, వెంకటయ్యగౌడ్, మహిపాల్, కులకచర్ల మాజీ సర్పంచ్ సొమ్యావెంకట్‌రాంరెడ్డి, ఘనాపూర్ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి వేణుగోపాల్‌గౌడ్, కొండామాధవరెడ్డి ఫౌండేషన్ ఇన్‌చార్జి రాంచంద్రయ్య, హన్మంతు, అంజయ్య, శేఖర్, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

మద్యం విక్రయదారుడి అరెస్టు

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 10: గాంధీ కుటీర్ బస్తీ నివాసి మహేశ్ కుమార్ (35) వివిధ వైన్స్ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి, ఎక్సైజ్ శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ విక్రయిస్తున్నాడు. బుధవారం ఉదయం నారాయణగూడ ఫ్లై ఓవర్, శివాజీనగర్ సమీపంలో ఉన్న బస్టాప్ వద్ద మద్యం విక్రయి స్తుండగా అరెస్ట్ చేసి 14 మద్యం బాటిళ్లు, రూ.1,800 నగదును పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

దుండిగల్, ఏప్రిల్10: నిర్మాణరంగ కూలీలకు గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురిని మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.33,750 విలువజేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశాకు చెందిన రంజన్‌దాస్ (26), కేశవ్ కౌర్(28), గంగా(31) ఉపాధి కోసం వచ్చి, బౌరంపేట పరిసర ప్రాంతాల్లోని నిర్మాణ రంగ సంస్థల్లో కూలీలుగా పని చేస్తున్నారు. కూలీ డబ్బులతో జీవనం సాగడం కష్టంగా మారడంతో కొన్ని రోజులుగా ఒడిశాకు చెందిన రావణ్ (31) ద్వారా తక్కువ ధరకు గంజాయి తీసుకువచ్చి.. ఇక్కడ పనిచేసే కూలీలకు విక్రయిస్తున్నారు. మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు నిఘా పెట్టారు. బుధవారం ఉదయం బౌరంపేటలోని ఖాళీ ప్రదేశంలో రంజన్ దాస్, కేశవ్ కౌర్, గంగా అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించడంతో అసలు విషయం బయటపడింది. దీంతో నిందితుల నుంయి రూ. 33,750ల విలువజేసే 1.35 కిలోల గంజాయి, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అనంతరం నిందితులను దుండిగల్ పోలీసులకు అప్పగించగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరో నిందితుడు రావణ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులకు పట్టుబడిన గంజాయి విక్రేతలు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
జఫ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962